

జగిత్యాల స్కూల్లో ఓటేసేందుకు లైన్లో నిల్చున్న ఓటర్లు



కోరుట్ల: కోరుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొలిసారి ఓటేసిన ఆనందంలో యువతులు



కథలాపూర్: ఇప్పపెల్లిలో ఓటేసేందుకు క్యూలో కూర్చున్న మహిళా ఓటర్లు



వెల్గటూర్: తొలిసారి ఓటు వేసి సిరా గుర్తును చూపుతున్న యువతి



మల్యాల: ఓటర్లకు సహాయం చేస్తున్న బూత్ లెవల్ అధికారులు



పెగడపల్లి: ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగుడు



జగిత్యాల: ఓటేసిన అనంతరం సిరాగుర్తును చూపుతున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత



వృద్ధుడిని వీల్ చైర్‌లో తీసుకువస్తున్న పంచాయతీ సిబ్బంది

మల్యాల : ఓగులాపూర్‌లో క్యూలో ఓటర్లు



జగిత్యాలలోని పాఠశాలలో ఓటర్లకు సహాయం చేస్తున్న బూత్ లెవల్ అధికారులు



కథలాపూర్: చింతకుంటలో వృద్ధురాలిని వీల్ చైర్‌లో కేంద్రానికి తీసుకువస్తున్న పంచాయతీ సిబ్బంది



జగిత్యాలలో ఓటు వేస్తున్న యువకుడు



కోరుట్ల: కోరుట్లలో పోలింగ్ కేంద్రానికి ఓటేసేందుకు వచ్చిన వృద్ధ దంపతులు



జగిత్యాలలోని పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సిబ్బంది



జగిత్యాలలో పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఓటర్లు



జగిత్యాలలో ఓటర్ వేలికి సిరా గుర్తు పెడుతున్న ఎన్నికల సిబ్బంది

# ఓటోత్సాహం

అసెంబ్లీ ఎన్నికల్లో చైతన్యం వెల్లివిరిసింది. పల్లె, పట్టణం తేడా లేకుండా ఓటోత్సాహం వెల్లువెత్తింది. గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల దాకా పోలింగ్ జరగగా, ఓటర్లు వెల్లువలా కదిలారు. పద్దెనిమిదేళ్ల యువతీయువకుల నుంచి వృద్ధుల దాకా తరలివచ్చారు. ఉదయం 7 గంటల నుంచే కేంద్రాల వద్ద బారులు తీరారు. పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలతో పోలింగ్ కాస్త ఆలస్యమైనా ఓపిగ్గా వేచి ఉండి మరీ ఓటేశారు. జగిత్యాలలో 73.54 కోరుట్లలో 73.69 ధర్మపురిలో 77.5 శాతం మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

- జగిత్యాల, నవంబర్ 30(నమస్తే తెలంగాణ)





మెట్‌పల్లి రూరల్: జగ్గసాగర్‌లో ఓటుహక్కు వినియోగించుకున్న ట్రాన్స్‌జెండర్ అఖిల



జగిత్యాలలో పోలింగ్ కేంద్రంలో మహిళకు సాయం చేస్తున్న పోలీసు సిబ్బంది



వెల్గటూర్: రాజక్కపల్లిలో మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు



కథలాపూర్: చింతకుంటలో ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగుడు



కథలాపూర్: చింతకుంటలో ఓటు వేసేందుకు క్యూలో ఓటర్లు



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు



ధర్మపురి: ఓటు హక్కు వినియోగించుకునేందుకు కోడలి సాయంతో కేంద్రానికి వస్తున్న వృద్ధురాలు